# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 292 | వరంగల్ | బుధవారం, 26 ఆగస్టు 2026 | పేజీలు : 02


## మొక్కలను నాటుదాం..
# పర్యావరణాన్ని కాపాడుదాం

- ప్రజల భాగస్వామ్యంతో వన మహోత్సవం విజయవంతం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, పాలకుర్తి వాణి:** మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అలాగే పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్య మని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం జనగామ మండలంలోని చౌడారంలోని ప్రభుత్వ స్థలంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హాజరై, మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఆర్‌డీఓ భాస్కర్, అటవీ శాఖ ఎఫ్‌ఆర్‌ఓ భాస్కర్, డీఏఓ అంబికా సోనీ, తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపీడీఓ మహేష్ నాయక్, సర్పంచ్ కె. పద్మ, ఉప సర్పంచ్ ప్రవీణ్, ఇతర సంబంధిత అటవీ, వ్యవసాయ శాఖ అధికారులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సహజ వ్యవసాయంతో అధిక దిగుబడి

పంటల వైవిధ్యీకరణ, సహజ వ్యవసాయంతో రైతులు మెరుగైన దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం, జిల్లాలోని జనగామ మండలం, చౌడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, పంటల సాగు, సహజ వ్యవసాయం, ఉద్యానవన పథకాల అమలు తీరును పరిశీలించారు. డీఏఓ అంబికా సోనీ, ఉద్యానవన అధికారి నర్సయ్య, సర్పంచ్ పద్మ, ఏఓ శరత్, ఏఈవో అనిల్, హెచ్ఈవో అరవింద్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బ తండాలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం దుబ్బ తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకుని అధికారికంగా చేరారు. సర్పంచ్ హపవాత్ విమల భర్త హపవాత్ నరేష్, ఉప సర్పంచ్ భూక్య కిషన్, వార్డు సభ్యులు భూక్య బాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతోనే వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# గాజుల అలంకరణలో శ్రీరేణుక ఎల్లమ్మ

**జనగామ, పాలకుర్తి వాణి :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని జనగామ పట్టణం 3వ వార్డు పరిధిలోని బాలాజీనగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సన్నిధిలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లికి గాజులతో విశేష అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన మంగళవారం, శ్రావణ మాసం సర్వశుభప్రదం కావడంతో లోకకళ్యాణార్థం, మహిళలు సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ అమ్మవారిని గాజులతో అలంకరించి గాజుల పూజ, మంగళగౌరి పూజ, సహస్ర కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పూజారి మారుపాక శాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.అనంతరం మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, బొట్టు, గాజులను పంపిణీ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి, కట్నకానుకలు అందజేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో దూడల శోభారాణి, మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి, మారుపాక విజయ,లగిశెట్టి పద్మావతి, దోసపాటి శ్రీలక్ష్మి, నారగోని శైలజ,లోనె మంజుల, తూముకుంట్ల విజయ, ఎనగందుల రేణుక, సునీత, పోగుల కవిత, రాంపల్లి మానస, మంగమమత, గౌరిగె సత్తెమ్మ, శోభన,ఆలేటి పద్మ, వేమల్ల హరిష, సృజన, అయిత రమ, భార్గవి, చింత లక్ష్మి, స్వాతి, భోగ రజిని , బండోజు సరళ, అంజలి, వాణి, వీణ, పావని ,సువర్ణ,గట్టు విజయ, నిర్వాహకులు దూడల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన ఉప సర్పంచ్ కిరణ్

**పాలకుర్తి వాణి, వర్ధన్నపేట :** వర్ధన్నపేట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ కుమార్తె మొదటి జన్మదిన వేడుకల్లో టీఎన్జీవో జిల్లా జాయింట్ సెక్రెటరీ కత్తి రవీందర్, పాలకుర్తి ఉపసర్పంచ్ గాదెపాక కిరణ్ కుమార్, వార్డు సభ్యులు దస్తగిరి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# పారదర్శకంగా పనిచేయాలి

**శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభ**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభను పాలకుర్తి మండల కార్యాలయం (MS Office)District project manager శ్రీనివాస్ శ్రీనిధి Regional manager నిర్మల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్యకు సంబంధించిన వివిధ అంశాలపై సభ్యులతో చర్చించి, సంస్థ అభివృద్ధి మహిళా సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ వార్షిక మహాసభలో సభ్యుల సమక్షంలో నూతన పాలకవర్గం,బాధ్యత వహించే ప్రతినిధుల ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. అధ్యక్షురాలిగా పేరపు సరోజ బొమ్మెర, కార్యదర్శిగా పొన్నాల అనూష ఈరవెన్ను, కోశాధికారిగా భూక్య సునీత దుబ్బ తండాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన పాలకవర్గం సమాఖ్య అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి, మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమాఖ్య కార్యకలాపాలను, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తూ సభ్యులందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సిబ్బంది APM వెంకటేశ్వర్లు CC లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు





## టీజీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా

# మహేందర్ నాయక్

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** రాజ్యాంగపరమైన అధికారాలు, బడ్జెట్ సాధన కోసం తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ ఫోరమ్ ఏర్పాటయింది. ఫోరం ఆవిర్భావ సభ హైదరాబాద్ లోని సోమాజిగూడలో మంగళవారం నిర్వహించారు. గిరిజన సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ భూక్యా సంతోష్ నాయక్ ఎన్నికై మాట్లాడారు. కమిటీని ప్రకటించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామ్ సింగ్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భానోత్ మహేందర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శిగా లైలా పరమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహేందర్ మాట్లాడుతూ.. గిరిజన గ్రామ పంచాయతీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధికి తగిన బడ్జెట్ను కేటాయించి గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# పచ్చదనం పెంపొందించుకోవాలి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : వనమహోత్సవ కార్యక్రమం భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలో ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి. వేదావతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపదించుకోవాలని తెలిపారు. ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడు , ఉప సర్పంచ్ గాదె పాక కిరణ్ కుమార్, వార్డు సభ్యులు కమ్మగాని సుధాకర్ గౌడ్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, వీరమనేని హనుమంతరావు, కత్తి దస్తగిరి, ఏపీఎం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341